కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేకతను ఎండగడదాం : సీపీఐ, సీపీఎం

విశాలాంధ్ర - చింతపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకెళ్లడానికై ఈనెల 14న సీలేరులో ప్రారంభమైన సిపిఐ, సిపిఎం ల పాదయాత్ర 5 వరోజైన మంగళ వారం మండలం లోని చిట్రాల గొప్పు గ్రామానికి చేరుకుంది. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిగా సత్యనారాయణ ఆధ్వర్యంలో సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు పాంగి ధనుంజయ్, పేట్ల పోతురాజు, అమర్, అధిక సంఖ్యలో కార్యకర్తలతో సాగుతున్న ఈ పాదయాత్ర గొందిపాకల మీదుగా అదే పంచాయతీ లోని సమగిరి, ఎర్రవరం గ్రామాలు చేరుకుని ఈ నెల 20 న సమగిరిలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సమస్యపై బహిరంగ సభకు చేరు కుంటుంది అన్నారు. అక్కడ నుండి అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం వరకు యాత్ర కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

పెందుర్తి : ఏపీకి అన్ని విధాలా నష్టం కలిగిస్తున్న కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్షాలు సాగిస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని సిపిఐ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు ప్రజలకు పిలుపు నిచ్చారు. మోదీ ప్రభుత్వ విధానాలపై ప్రచారభేరి నిర్వహిస్తున్న వామపక్షాలు పెందుర్తి నియోజకవర్గంలోని వేలంపేట, కుమ్మరి కాలనీ, తమిళ్ మార్కెట్, జన చైతన్య లేవట్, పెందుర్తి కూడలిలో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ, పోలవరంకు నిధుల విడుదల, పోర్టుల విక్రయం, విభజన హామీలు అమలు సహా అన్ని విధాలా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజేపీ ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో సిపిఐ పెందుర్తి శాఖ కార్యదర్శి ఎస్.అసిరి నాయుడు, జి మల్లేశు, కే రామారావు , సిపిఎం నాయుకుడు అప్పలనాయుడు ఇరు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

అరకులోయ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రజా కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 25 తేదీన అరకులోయలో జరిగే బహిరంగ సభకు పాల్గొని విజయవంతం చేయాలని పెద్దలబుడు, చినలబుడు పంచాయ తీల్లో గ్రామాల్లో మంగళ వారం సిపిఎం ప్రచార యాత్ర నిర్వహించింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి.బాలదేవ్ మాట్లాడుతూ కేంద్రంలో మతన్మాద బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశంలో మూడోసారి అధికారంలో రావాలని ప్రయత్ని స్తున్నదని దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, ఎల్ఐసి, రోడ్డురవాణా, ఓడరేవులు,స్టీల్ ప్లాంట్ బ్యాంకింగ్ రంగం ప్రభుత్వ ప్రజల ఆస్తులను ఆదాని అంబానీలకు కారుచౌకగా దోచి పెదుతుందని గిరిజన ప్రాంతంలో అటవీసవరణ చట్టం పేరుతో అడవులను ప్రైవేటుకార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తూ హైడ్రోపోవర్ ప్రాజెక్టులను నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. గిరిజనులకు అండగా నిలబడాల్సిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రప్రభుత్వం గిరిజనులకు ద్రోహం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి మోకరిల్లుతుందన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కే మగ్గన్న టి.హరికే మొద్దు రత్నకుమారి సీత పెద్దలబుడు పంచాయతీ వార్డు మెంబర్ అప్పలమ్మ చంప లైచన్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ : బిజెపిని గద్దె దించితే గాని దేశానికి రక్షణ లేదని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం. మన్మధరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. సుబ్బారావు అన్నారు. 'బిజెపి హటావో, దేశ్ కీ బచావో' నినాదంతో దేశవ్యాప్తంగా సిపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచార ఉద్యమానికి ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం పూర్ణా మార్కెట్ అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి ప్రచార కార్యక్రమం జరిగింది. స్ప్రింగ్ రోడ్డు, మెయిన్ రోడ్డు, ఏవీఎన్ కాలేజీ, వెలంపేట తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాలుగు రోడ్ల సెంటర్లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రావడానికి ముందు సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామని, పెట్టుబడిదారులు విదేశీ బ్యాంక్ ల్లో దాచుకున్న నల్ల డబ్బును వెనక్కి తెచ్చి, ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో కోటీశ్వరుల పక్షాన ఉంటూ దేశంలో ఉన్న 140 కోట్ల మంది ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మేస్త్రిలు ఆదినారాయణ, బి సాంబయ్య, జి సూరిబాబు, ఏ పైడిరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం : పట్టణంలోని పెద్దబొడ్డేపల్లిలో సిపిఐ ప్రచారబేరిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై సిపిఐ నాయకులు కరపత్రాలు పంచుతూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలను వ్యతిరేకీస్తూ కరపత్రాలు పంచడం ద్వారా ప్రజల్లో అవగాహన ఏర్పడుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం వస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి మాకిరెడ్డి రాము నాయుడు, కార్యావర్గం సభ్యులు జి. గురుబాబు, డి.హెచ్. క్రాంతి, ఎల్.వి. రమణ, నల్లబెల్లి శ్రీరాంమూర్తి, శ్రీరంగం రాంబాబు, పావడ సత్యనారాయణ పాల్గొన్నారు.

నాతవరం : ఈ నెల 14 నుండి 30 వరకు కేంద్ర ప్రభుత్వం(బిజెపి) ప్రజావ్వేతిరేక విదానాలపై సిపిఎం, సిపిఐ పార్టీల కేంద్ర కమిటీ పిలుపు మేరకు నాతవరం మండలంలో మంగళవారం ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసి కాంప్లెక్స్ నుండి స్థానిక పిహెచ్సి వరకు ర్యాలీగా వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి కార్పోరేట్, మతోన్మాద విధానాలపై ప్రజలలో ప్రచారం చేయాలన్నారు. దేశంలో రాజ్యాంగకు బదులు మతోన్మాదం అమలు చేయాలి చూస్తుందన్నారు ప్రభుత్వ పరిశ్రమలను, ప్రకృతి వనరులను ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందాన్నరు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ నాలుగేళ్లుగా తాండవ జలాశయం గేట్లు మరమ్మత్తులకు గురై వేల క్యూసెక్కుల నీరు వృధాగా పోతుందన్నారు. వర్షాలు లేక వచ్చే ఖరీఫ్‌కు రైతాంగం సాగు నీటి సమస్య ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి నాయకులు గిరిబాబు, ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు ఎల్వి.రమణ, జిల్లా మహిళా మండలి కార్యదర్శి బి.సుబ్బలక్ష్మి, సిపిఐ మండల శాఖ కార్యదర్శి ఈ.అప్పారావు, నర్సీపట్నం రూరల్ కార్యదర్శి ఎస్.శ్రీరామ్మూర్తి, ఏపి గిరిజన సంఘం నాయకులు బాస్కర్‌రావు, నాతవరం ముఠా కార్మిక సంఘం నాయకులు కె.తాతారావు పాల్గొన్నారు.

మధురవాడ : సీపీఎం, సీపీఐ ప్రచార బేరి 7 వ వార్డులో రిక్షా కాలనీ, శ్రీనివాస నగర్, బాపుజీనగర్ ప్రాంతాలలో మంగళవారం ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావేతిరేక విధానాల పై నిరసన నినాదాల తొ పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ, సీపీఎం మధురవాడ జోన్ కార్యదర్శులు వి సత్యనారాయణ, డీ అప్పలరాజు, మాట్లాడుతూ ప్రజా స్వామ్య విలువలకు పాతరెస్తున్న బీజేపీ విధానాలను ప్రజలందరూ వ్యతెరికించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్రభుత్వ రంగ సంస్థల ను కాపాడాలని కోరుతూ పోరాడుతుంటే, కేంద్రంలో అధికారం లో వున్న బీజేపీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది అని తెలియ జేశారు. కార్యక్రమంలో సీపీఎం,సీపీఐ నాయకులు బి.భారతి, నారాయణరావు, ఎండీ బేగం,డి తులసి. తదితరులు పాల్గొన్నారు.

విశాఖ : బీజేపీ హఠావో, దేశ్ కీ బచావో అనే నినాదంతో ఇంటింటికి సిపిఐ, సిపిఎం ప్రచారభేరి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు తెలిపారు. మంగళవారం అల్లిపురం నేరెళ్ల కోనేరు, ఏడు గుళ్ళు జంక్షన్ తదితర ప్రాంతాలలో ప్రజలకు కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలుచేయకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉద్యోగాలు ఇవ్వకపోగా, జీఎస్టీ వంటి అనాలోచిత నిర్ణయాల వలన అనేక కంపెనీలు మూతపడి కోట్లాది మంది ఉద్యోగాలు కోల్పోయారన్నారు. అచ్చే దిన్ అంటూ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా చేశారన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం తగ్గించకుండా మత రాజకీయాలు చేస్తూ యువతను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. తమ చెమట, నెత్తురుతో సంపదను సృష్టిస్తున్న కార్మికుల హక్కులను కాలరాస్తూన్నారన్నారు. దోపిడీ వర్గాల ప్రయోజనాలను కాపాడటం కోసం నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను ఆదానీకి అప్పజెప్పుతున్నారని, ప్రశ్నించిన ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తూ భయాందోళనలకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జి కాసులరెడ్డి, చెల్లూరి బుజ్జి, జి లక్ష్మణరావు, జి ఫణింద్ర, యు నాగరాజు, అశోక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈనెల 26న స్టీల్ ప్లాంట్ మెయిన్ గేటు వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం జోన్ కమిటీ సభ్యులు రవ్వ నర్సింగరావు పేర్కొన్నారు. మంగళవారం ఆనందపురం మండల కేంద్రమైన కూడలి, వేములవలస బీసీ కాలనీలో కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ర్యాలీ, పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. అమ్మలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం చూస్తుందని దీనిపై ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్మికళాసీలు కార్మికులు పంచాయతీ వర్కర్స్ షైవుడ్ కార్మికులు ప్రజా సిపిఎం నాయకులు రవ్వ నర్సింగ్ రావు, ఐద్వా నాయకులు కే నాగరాణి సిఐటియు మండల కార్యదర్శి డి రమణ ఎస్ రామారావు పాల్గొన్నారు.

చోడవరం : కేంద్రంలో అధికార బి.జె.పి.పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై సి.పి.ఐ. జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో చోడవరం పంచాయతీ ద్వారకా నగర్ లో మంగళవారం సి.పి.ఐ., మరియు సిపిఐ లిబరేషన్ పార్టీలు ఇంటింట విస్తృత ప్రచారం నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పేద, మధ్య తరగతి ప్రజలు అనేక ఆర్థిక, సామాజిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్పొరేట్ వ్యవస్థలకు బిజెపి గవర్నమెంట్ కొమ్ముకాస్తుందని గవర్నమెంట్ సెక్టర్‌లో పరిశ్రమలు ప్రైవేటు పరం చేయడం అన్యాయం అన్నారు. ఇప్పటికే చాలా కంపెనీలు ప్రైవేట్ పరం చేసినట్లు తెలిపారు. రానున్న కాలంలో కులతత్వ పోకడలతో నడిచే ఆర్.ఎస్.ఎస్., ఆధ్వర్యంలో నడుస్తున్న బిజెపిను గద్దేదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె. పద్మ, సోమవారం దేవి, మరియు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎటపాక : సిపిఐ, సిపిఎం చేస్తున్న ప్రచారభేరి కార్యక్రమంలో భాగంగా మంగళవారం లక్ష్మీ పురం పంచాయతీలో ఉపాది హామీ పని వద్ద కన్నాపురం, రంగాపురం, లింగాలపల్లి, పాల మడుగు గ్రామస్థులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. కన్నాపురం, రంగాపురం తదితర కొన్ని గ్రామలలో హైలెవల్ వాటర్ ట్యాంక్ లు కావాలని పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని రోడ్ల నిర్మాణం చేయాలని, అలుగు వాగు ప్రాజెక్టు వద్ద లిప్టు నిర్మించి రంగాపురం, కన్నాపురం, పట్టుచీర తదితర గ్రామాల పంటలకు నీరం దించాలని, లింగాలపల్లి గ్రామంలో నిరుపేద దళితుల సాగులోవున్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పోలవరం నిర్వాసితులకు ఇవ్వాలని చూస్తుందని తమ భూములు కాపా డాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అల్లూరి సీతారామరాజు జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ, మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, సిఐటీయూ నాయకులు దేగల మాధవరావు, ఆకిశెట్ట రాము, నక్కా సూరిబాబు, వరదాబ్రహ్మాం నవలం శ్రీరాములు, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని తక్షణమే విర మించు కోవా లని వామ పక్ష పార్టీల నేతలు డిమాండ్ చేసారు.అప్పన్న కాలనీ లో మంగళ వారం ప్రచార భేరి కార్యక్రమం కొనసాగింది. వామ పక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేసారు.అనంతరం వామ పక్ష పార్టీల నాయకులు ఎం.రాంబాబు, కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఇక్కట్లకు గురి చేసే కార్యక్రమాలను చేపడుతుందని అక్షేపించారు. అధిక ధరలు పెంచడం వల్ల మధ్య తరగతి ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెట్రోల్ ,డీజిల్ ధరలను భారీగా పెంచిందని, దీని ద్వారా ప్రజలపై అధిక బారం పెరిగిందని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రజల పై ఉందన్నారు. ఈ ప్రచార కార్యక్రమం లో నాయకులు అప్పా రీ విష్ణు మూర్తి, జి.ఆనంద్ , ఏ.లోకేష్, దానరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల మన్యవాసులకు తీరని నష్టం జరుగుతోందని సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రచారభేరి పేరిట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర కొయ్యూరు మండలంలో ఐదవ రోజు కొనసాగింది. ఐదవ రోజు కొత్తపల్లి నుండి ప్రారంభించిన పాదయాత్ర తాటివానిపాలెం గుమ్మలపాలెం బంగారంపేట అంతాడ ములసల రాజుపేట మీదుగా రామరాజుపాలెం వరకు చేపట్టారు. ఆయా గ్రామాలను సందర్శించిన సిపిఐ నేతలు ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవుడు మాట్లాడుతూ సిపిఐ పార్టీ నుండి చింతపల్లి నియోజకవర్గం లో రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన స్వర్గీయ గొడ్డేటి దేవుడు, సిపిఐ నేత స్వర్గీయ కామ్రేడ్ బదుగు రామరాజ్యం మన్యప్రాంత అభివృద్ధికి గిరిజనుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. సిపిఐ పార్టీకి కంచుకోటగా 30 సంవత్సరాలు పార్టీకు అండగా ఉంటూ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ఘనత మండల వాసులదేనన్నారు. అడవినే నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులకు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం తలపెడుతున్నాయని ధ్వజమెత్తారు.

విశాఖ : కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 30 వరకు సిపిఐ, సిపిఎం నిర్వహించే ఇంటింటికీ సిపిఐ ప్రచారభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్ కోరారు. మంగళవారం జీవీఎంసీ 50, 51 వార్డు మాధవధార కళింగ నగర్ లో ఇంటింటికీ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉండే సమస్యల పరిష్కారం కోసం సీపీఐ, సీపీఎం పాదయాత్రలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. సీపీఐ ఉత్తర నియోజకవర్గ సహాయ కార్యదర్శి నెయ్యల నాగ భూషణరావు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ, రాష్ట్ర వైసీపీ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 26 న గాజువాక లో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిపీఐ నాయకులు వి. నల్లయ్య, నెయ్యల జానకి రావు, అదారి అదినారాయణ, సి.పి.ఎం. జిల్లా కమిటీ సభ్యులు నాయన బాబు, ఎం. శ్రీనివాస రావు, ఎస్.శ్రావణకుమార్, కునా వెంకటరావు, అన్నెపు ఈశ్వరరావు, నాయుడు బాబు, సత్య నారాయణ (బుజ్జి) సత్యవతి, సిపిఎం నాయుకులు కె.సుధాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అపరిష్కృత సమస్యలను సత్వరం పరిష్కరించాలి : మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అనకాపల్లి మండలం సిరసపల్లి ప్రాంతంలో వివిధ కారణాలవల్ల అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశించారు. అనకాపల్లి మండలం సిరసపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 84వ వార్డులో కోటి 30 లక్షల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న మందులను ఆయన పరిశీలించారు. ఈ ఆసుపత్రిలో రోగులకు అందించనున్న వైద్య సదుపాయం గురించి ఆయన డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ ఆసుపత్రి ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో సి ఎస్ ఆర్ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జీవీఎంసీ నుంచి అవసరమైన అనుమతులు రప్పించాలని మంత్రి అమర్నాథ్ అధికారులకు సూచించారు. అనంతరం ఎన్టీఆర్ కాలనీలో పర్యటించిన మంత్రి అమర్నాథ్ దృష్టికి అక్కడి కాలనీ వాసులు కమ్యూనిటీ హాల్ సమస్య గురించి వివరించారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో తాము దీనిని వినియోగించుకోలేకపోతున్నామని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అదే విధంగా 20 లక్షల రూపాయలు వ్యయంతో చేపట్టనున్న ఇంటర్నల్ సిసి రోడ్లు, కాలువలు, ఆర్ సి సి కల్వర్టు నిర్మాణ పనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, కార్పొరేటర్ ఎం. నీలబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోద రవి, జేసీఎస్ ఇంచార్జి కొణతాల మురళి కృష్ణ, 84 వ వార్డు వైసిపి నాయకుడు ఈగల మహేష్, కే సురేష్, గొల్లవిల్లి నరసింగరావు, కోరుకొండ రాఘువ, ఆళ్ల నాగేశ్వరరావు, కె.శంకర్, మలసాల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కె.జీ.బీ.వీలో ప్రవేశాలకై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - నక్కపల్లి : స్థానిక కె.జీ.బీ.వీ కళాశాల లో ఇంటర్ ప్రథమసంవత్సరం ప్రవేశాలకై ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేలా స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ వై.త్రివేణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పాఠశాలలు,ఉపాధ్యాయులు ఇండ్లను సందర్శించి విస్తృత ప్రచారం చేస్తున్నారు. గతంలో స్థానిక కేజీబీవీ కళాశాలలో విద్యార్థినుల ప్రగతి, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సౌకర్యాలు ను వారికి వివరించి కళాశాల లో ప్రవేశాలు పొందేలా అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ త్రివేణి మాట్లాడుతూ ఆరవతరగతి,ఇంటర్ ఫస్టియర్ తోపాటు, ఏడు ఎనిమిది తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనాథలు,డ్రాపౌట్లు,పేద వెనుకబడిన మరియు మైనారిటీ వర్గాలు బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఆన్ లైన్ ద్వారా నే దరఖాస్తు లు సమర్పించాలన్నారు.దీనిలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినుల వివరాలను సేకరించి వారి వద్దకు వెళ్ళి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు వి.కన్యాకుమారి, ఎమ్. స్వర్ణలత, ఏ.శ్రీదేవి, ఎమ్.అమ్మాజీ,సి.హెచ్. లక్ష్మీ, పార్వతి పాల్గొన్నారువీరితో పాటు నక్కపల్లి హైస్కూలు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ఉన్నారు

భక్తులకు అసౌకర్యం కలుగ నివ్వం : ఈఓ

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి నిజరూప దర్శనం (చందనోత్సవం) కు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఈ. ఓ (ఇంచార్జ్) త్రినాధరావు, ఈ. ఈ శ్రీనివాసరాజు తో కలసి ఏ.సి.పి అన్నెపు నరసింహ మూర్తి, గోపాలపట్నం సి.ఐ నరసింహారావు బృందం ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ మార్పులు చేర్పులు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు నిత్యం ఏర్పాట్లు చూస్తున్నాం అని ఈ. ఓ పేర్కొన్నారు.

జీవీఎంసీ కమిషనర్‌ను కలిసన బెహరా భాస్కరరావు



విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ నూతన కమిషనర్ ను జి.వి.ఎం.సి కో ఆప్షన్ మెంబర్ బెహర భాస్కరరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం 91వ వార్డు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీ నగర్ ఈ బ్లాక్ లో పాఠశాల వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన నాట్య రీతులు, నాటికలు చూసి పరవసులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తీర్చి దిద్దుటలో ఉపాధ్యాయులు బాగా కృషి చేస్తున్నరని అభినందించారు. నేటి సమాజంలో తల్లిదండ్రుల పట్ల ముసలి వారి పట్ల ఎలా ప్రవర్తించాలో తెలియజేసే కనువిప్పు నాటిక ప్రదర్శించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి 1000/- రూపాయలు చప్పున నలుగురికి 4000/- రూపాయల నగదు బహుమతిగా అందజేశారు. హైకోర్టు సీనియర్ లాయర్ జి అప్పారావు విద్యతోనే దేనినైనా సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 91 వ వార్డు అధ్యక్షులు గుని శెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు జి. అప్పలస్వామి నాయుడు, హెచ్ఎం కే వరలక్ష్మి, ఎం మోహన్ రావు, బండి దుర్గేష్, ఐ ఉమామహేశ్వరరావు, తెలుకుల రమేష్, చైర్మన్ ఎస్. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

జోన్ 2లో జోనల్ కమిషనర్లు ఎందరు మారిన..
పనితీరు మార్చుకోని యంత్రాంగం

విశాలాంధ్ర - కొమ్మాది : మధురవాడ, కొమ్మాది పలు ప్రాంతాల్లో ఫుట్పాత్ పలకలు విరిగిపడడంపై, పాద చారులకు పిల్లలకు, వృద్దులకు నడక శాపంగా మారింది. మూగజీవాలు ఇందులో పడి మరణించడం గమనార్హం. ఎన్నిసార్లు స్పందనలో వినతి పత్రాలు అందుకు న్నప్పటికీ ఫలితం శూన్యమని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. తక్షణమే తగుచర్యలు తీసుకుని ఫుట్పాత్తులు పలకలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

మన్యంలో డిజిటల్ తరగతి గదులు ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - అల్లూరి జిల్లా : గిరిజన ప్రాంతాలలోని ప్రజల విద్య, ఆరోగ్యం జీవనోపాధి పట్ల ప్రత్యేక శ్రద్ధ తో ఆదిమవాసి నివాస ప్రాంతాలలో పలు కార్యక్రమాలను చేపడుతున్న ఆరోహన్ సంస్థ తమ అభివృద్ధి పనులలో భాగంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు, అనంతగిరి లలో డిగిటల్ తరగతి గదులను ఆవిష్కరించినది. జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అషుతోష్ శ్రీవాత్సవ సహా పలువురు ప్రముఖులు హాజరైనారు. అరకు అనంతగిరి మండలల్లోని 120 గ్రామాలకు పైగా విస్తరిం చియున్న గిరిజన ప్రదేశాలలో ఈ ఆవిష్కరణ కార్యక్రమాలు ఏడాది పొడవునా కొనసగుతాయని సంస్థ ప్రతినిధి చెప్పారు. 2023 మొదటి త్రైమాసికంలో పిల్లలు మహిళలకు ప్రాథమికంగా కావలసిన విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు జీవనానికి సంబంధించిన కార్యక్రమలను ఆరోహన్ చేపడుతుంది. సుమారు 5 వేలమంది జీవితాలను ప్రభావితం చేస్తు, అనంతగిరి మండలంలో బలియగూడ, జకర్వలన మండలంలో గుండివలస ప్రాంతాలలో 3 బాల విద్యా కేంద్రాలను స్థాపించి, అభివృద్ధి చేయటం, యువతరం కంప్యూటర్ శిక్షణ కోసం 2 డిజిటల్ తరగతి గదుల స్థాపన, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యులు కొరకు శిక్షణ నిర్వహించటం, 16 ఆరోగ్య శిబిరాలను నిర్వహించటం, 120 మంది పిల్లలకు రెగులర్ ప్రాతిపదిక పైన పౌష్టికాహారం అందించటం, జీవనోపాధికి అవసరమైన శిక్షణ కార్యశాలలు నిర్వహించటం, ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వర్తించటం ఆరోహన్ చేసిందన్నారు. స్థానికంగా నున్న 12 చిన్న సంస్థలతో కలసి ఈ కార్యక్రమాలను ఆరోహన్ అమలు చేసిందని చెప్పారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి చారించండి : కమిషనర్ సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక దృష్టి చారించాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్, 31వ వార్డు, ఎంఎస్ఎఫ్-4, బీచ్ రోడ్ లోని జివిఎంసి స్విమ్మింగ్ పూల్, వైయస్సార్ వ్యూ పాయింట్ (సీతకొండ), కాపులప్పాడ డంపింగ్ యార్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నగరంలో వ్యర్థాలు అక్కడక్కడ కనిపిస్తున్నాయని వాటిని ఎప్పటి కప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. వార్డులో పారిశుధ్య కార్మికులు యొక్క ఫేస్ మస్టర్ వేసే విధానాన్ని పరిశీలించి, వారు పనిచేసే కాలంతోపాటు డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. ఎంఎస్ఎఫ్-4ను సందర్శించి వ్యర్థాలు ఎన్ని టన్నులు వస్తున్నాయి... ఎన్ని టన్నులు కాపులప్పాడకు వెళుతున్నాయని, మిషనరీ పని చేసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసు కున్నారు. తదుపరి ఆర్కే బీచ్ రోడ్ లో ఉన్న జివిఎంసి స్విమ్మింగ్ పూల్ ను సందర్శించి పనులు వేగవంతం చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజ నీరింగ్ అధికారులను ఆదేశించారు. వైయస్సార్ వ్యూ పోయింట్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులపై అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ పర్యటనలో 31వ వార్డు కార్పొరేటర్ బిపెన్ జైన్, అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, కనకమహాలక్ష్మి, విజయలక్ష్మి, పర్యవేక్షిక ఇంజనీర్లు సత్యనారాయణ రాజు, శ్యాంసన్ రాజు, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, కార్యనిర్వాహకా ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

20న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ స్టీల్ కార్మికులకు తక్షణం నూతన వేతనాలు అమలు చేయాలని, ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడపాలని, ప్లాంట్ ప్రైయివేటీకరణ ఆపాలి అనే ప్రధాన డిమాండ్లతో 20-4-23 గురువారం ఉదయం 10:30 గంటలకు ఈ డి (వర్క్స్) కార్యాలయం ఎదుట సిఐటియు, మిత్రపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని, దీనిని జయప్రదం చేయాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి పిలుపు నిచ్చారు. ఈ ధర్నా జయప్రదం కొరకు నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ స్టోర్ జంక్షన్ లో గోడపత్రులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం లో భాగంగా స్టీల్ ప్లాంట్ 100% వ్యూహాత్మక అమ్మకం కొరకు స్టీల్ యాజమాన్యం కార్మికుల మనో ధైర్యాన్ని ఆర్థిక అంశాలతో కృంగ తీయాలనే వైఖరితో నూతన వేతనాలు అమలు చేయడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. 1982 లో సెయిల్ నుంచి విడదీసి విశాఖ ఉక్కు కర్మాగారంగా ఏర్పడిన నాటి నుంచి వేతనాలు అమలు, మరి ఏ ఇతర ఆర్థిక అంశాలు అమలులో ఇక్కడ ఎటువంటి జాప్యం లేకుండా తక్షణం అమలు అయ్యేవని ఆయన గుర్తు చేశారు. కానీ నేడు జరిగిన నూతన వేతన ఒప్పందంలో క్లాస్ నెంబర్ 8 ద్వారా యాజమాన్యం విశాఖ ఉక్కు కార్మికులకు అన్యాయం చేయాలని నిర్ణయిస్తే దానిని ఏఐటీయూసీ, ఐఎన్‌టియుసి సమర్థించడంతో ఈ పరిస్థితి ఉత్పన్న మైందని ఆయన వివరించారు. కనుక దీనికి వ్యతిరేకంగా ప్లాంట్ లోని ప్రధాన విభాగాలలో ప్రచారం చేసి ఆ విభాగాధిపతుల కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి వారికి వినతి పత్రాల ద్వారా సమస్య తీవ్రతను వివరించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు, పి శ్రీనివాసరాజు, బి.అప్పారావు, యు వెంకటేశ్వర్లు, గంగాధర్, టీవీకే.రాజు, కెవి.సత్యనారాయణ, నీలకంఠం, బిఎన్ మధుసూదన్, బి.మహేష్, విడివి పూర్ణ చంద్రరావు, ఆర్ దుర్గాప్రసాద్, రామన్న, సత్యనారాయణ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

చందనోత్సవంలో పారిశుద్ధ్యం, తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ

జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఈ నెల 23వ తేదీన జరిగే శ్రీ వరహాల లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవంలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా జివిఎంసి తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ తెలిపారు. మంగళవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాల యంలో ఆయన చాంబర్లో సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జివిఎంసి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిజ రూప దర్శనానికి వేలాదిగా భక్తులు వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్తు, పార్కింగ్, తదితర పనులను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. భక్తులకు దాతలు అందించే ప్రసాదాలు, ఇతర పానీయాలు యొక్క వ్యర్థాలను ఎప్పటికప్పుడు పారిశుధ్య సిబ్బంది చే తొలగించాలని, దర్శనానికి వచ్చే భక్తులతో పాటు క్యూలైన్లో ఉన్న భక్తులకు సమృద్ధిగా త్రాగునీరు అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి భక్తులకు ఇబ్బంది లేకుండా వారు సులువుగా దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూట్వ్ ఆఫీసర్ త్రినాధరావు, జివిఎంసి అదనప కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు ,పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల రావు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా 'జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : పాయకరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో మండలంలోని వెంకటనగరం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జోరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గొల్ల బాబూరావు గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంకా సూర్యనారాయణ, వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జిల్లా ప్రచార కమిటీ పబ్లిక్ వింగ్ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాస్, జగతా శ్రీను, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, హరి, జగతా రమణ, తుమ్మలపల్లి సతీష్, గృహసారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - కె కోటపాడు : రసాయన ఎరువులు వినియోగించి భూమి సారాన్ని పాడు చేయకుండా, వాటి స్థానంలో పచ్చిరొట్ట ఎరువులు వినియోగించాలని నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు సూచించారు. మంగళవారం సింగన్న దొరపాలెంలో రైతులకు వ్యవసాయ పద్ధతులను వివరించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆధునిక వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపించాలని అన్నారు. పచ్చిరొట్ట ఎరువులు వాడటం వల్ల భూమి సారాన్ని పెంచి పంట దిగుబడులు సాధించవచ్చునని అన్నారు. పచ్చిరొట్ట ఎరువులపై రైతులకు అవగాహన లేకపోవడంతో అధిక మొత్తంలో రసాయన ఎరువులు వాడుతున్నారని అన్నారు. జీలుగ, జనుము విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని, వీటిని పొలాల్లో వెదజల్లి పంట కాలంలో నేలలో కలిసిపోయేటట్లు కలియుదున్నడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు పుష్ప మంజరి, ఉమ, స్నేహలత, తేజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బోయపాలెంలో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో బోయపాలెం జంక్షన్లో ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఉన్న ఆటో స్టాండ్ యూనియన్ డ్రైవర్లు వేసవిలో ప్రయాణికులు, పాద చారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని ఆనందపురం ట్రాఫిక్ ఎస్సై రఘురామ్ చేతుల మీదుగా ప్రారంభించి సుమారుగా 1000 మంది పాదచర్ల వాహందారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ ఈ సంవత్సరం వేసవితాపం చాలా ఎక్కువగా ఉంటుందని ప్రజలు బయటకు తిరిగేటప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని వేసవికాలం దృష్టిలో పెట్టుకొని కొన్ని సంస్థలు యూనియన్లు పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ఇలాంటి చలివేంద్రాలను వీలైనంత ఎక్కువ మండలంలో ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రఘురాం ట్రాఫిక్ సిబ్బంది, బోయపాలెం ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ చిట్టి బాబు డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాల అసోసియేషన్

నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - నర్సీపట్నం : ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం నర్సీపట్నంలో జరిగింది. అధ్యక్షులుగా రిషి కళాశాల కరస్పాండెంట్ కోన సతీష్, కార్యదర్శిగా రవితేజ కళాశాల కరస్పాండెంట్ ఓ .మోహనానంద, కోశాధికారిగా ప్రగతి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఉలబాల సత్తిబాబు నియామకమయ్యారు. ఎన్నికైన వారు రెండు ఏళ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగుతారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు కళాశాలల యాజమాన్యం అభినందించారు .

ఆగిపోయిన గృహాలకు బిల్లులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - జికేవీధి : అల్లూరి జిల్లా మన్యంలో ప్రధానన మంత్రి ఆవాస్ యోజన జగనన్న గృహాల లబ్దిదారులు కొంత మంది బేస్మెంట్ లెవెల్, శ్లాబ్ లెవెల్ వరకు నిర్మాణాలు చేసుకొని మూడు నెలలు కావస్తున్న ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయక పోవడంతో గృహ లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని టిఎన్ఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి అన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ లబ్దిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన గృహాలకు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

8 కరోన కేసులు నమోదు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలంలో రోజు రోజుకు కరోన కేసులు పెరుగుతున్నాయి, ఇప్పటికే మండలంలో 3 కరోన కేసులు నమోదు కాగా మంగళవారం 13 మందికి కరోన పరీక్షలు నిర్వహించగా మరో 5 పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య సిబ్బంది తెలిపారు,జడ్డంగి పిహెచ్సిలో ఇద్దరికి పరీక్షలు చేయగా ఒకరికి, రాజవొమ్మంగి పిహెచ్సిలో 11 మందికి పరీక్షలు నిర్వహించగా 4 గురికి కరోన ఉన్నట్లు తెలిపారు,కాగా వీరు కొండలింగంపర్తి, శరబవరం, దుసారపాము, రాజవొమ్మంగి, కిమ్మలిగెడ్డ గ్రామాలకు చెందినవారుగ తెలిపారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర - పాయకరావుపేట : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణాలపై ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పాయకరావుపేట, నక్కపల్లి మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా ఇళ్ల స్థలాలు పొందినటువంటి లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలు ఎంతవరకు పూర్తి అయ్యాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంకా సూర్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జిల్లా ప్రచార కమిటీ వింగ్ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, జగతా శ్రీను, నక్కపల్లి జడ్పిటిసి కాసులమ్మ, హౌసింగ్ పీ.డీ బి.కుర్మినాయుడు, డి.ఇ పి. విజయుడు, ఏ.ఈ వై.ప్రతాప్, ఎంపీడీవో సాంబశివరావు, తహసిల్దార్ కె.జయప్రకాష్, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిఎసిఎస్ చైర్మన్‌గా సాయి ప్రసాద్

విశాలాంధ్ర - కే.కోటపాడు : ఈ మండలం చౌడువాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్‌గా అదే గ్రామానికి చెందిన ఆకుల సాయిప్రసాద్‌ను నియమించారు. నియామక పత్రాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. తనను ఈ పదవిలో నియమించినందుకు సాయి ప్రసాద్ మంత్రి బూడికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, దాట్ల శివాజీ, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ పాల్గొన్నారు.

26వ తేదిన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - హుకుంపేట : ఈ నెల 26వ తేదిన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని స్థానిక ఎంపీడీవో వెంకటరావు ఒక ప్రకటనతో పేర్కొ న్నారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎంపీడీవో కార్యాలయం మందిరంలో నిర్వహించే సమావేశానికి మండల స్థాయి అధికారులు, దాదాపుగా 28 శాఖల అధికారులు హజరుకావాల్సి ఉంటుందని తెలిపారు. అధికారులు మండలంలో వారి పనితీరుపై సమీక్ష ఉంటుందని తెలిపారు. అలాగే మండలంలో నాయకులు తప్ప కుండా హాజరుకావాలని పేర్కొన్నారు. 26వ తేది ఉదయం 10.30 నిమిషాలకు సమావేశం ప్రారంభిస్తామని అందురు విధిగా హాజరు కావాలని కోరారు. మండల స్థాయిలో ఏఅధికారి రాకపోయిన వారిపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాధు చేస్తామని హెచ్చరించారు.

చంద్రబాబు జన్మదినానికి ఘనంగా ఏర్పాట్లు

విశాలాంధ్ర - కె. కోటపాడు : ఈ నెల 20న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జన్మదినాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు తెలిపారు. మండలంలోని ఏ. కోడూరు జంక్షన్ వద్ద ఉదయం 8 గంటలకు కేక్ కటింగ్ అనంతరం రక్తదాన శిబిరం, మధ్యాహ్నం అన్నసమారాధన, పేదలకు చీరల పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చంద్రబాబు జన్మదిన వేడుకలకు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. అదే విధంగా చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసే రక్తదాన శిబిరంలో స్వచ్ఛంద రక్తదానం చేసేందుకు యువత రావాలని పైలా ప్రసాదరావు కోరారు.

ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో 20న మేగా జాబ్ మేళా

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కాలేజీ, పెందుర్తి ఐసిఐసిఐ బ్యాంక్ ఏప్రిల్ 20న ఉదయం 10 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్.ఈ. ఫ్లోరా తెలియజేశారు. ఐసిఐసిఐ పర్మినెంట్ ఆన్ రోల్ ఉద్యోగం "రిలేషన్ షిప్ మేనేజర్" ఉద్యోగానికి 25 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన 10 నుంచి డిగ్రీ వరకు 50 శాతం మార్కులు కలిగిన యువతి, యువకులు అర్హులు అని తెలిపారు. బిఎ, బిబిఎ, బీకాం, బిఎస్సి, బిసిఎ డిగ్రీ పూర్తి చేసిన, డిగ్రీ చివరి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులని చెప్పారు. జీతం సంవత్సరానికి 2.6 లక్షలు నుండి 3.0 లక్షలు వరకు వుంటుందని తెలియచేసారు. ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగం ఇవ్వబడునని కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ రావ్ తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన యువతి, యువకులు తమ బయోడేటా ఫామ్, సర్టిఫికేట్స్ జిరెక్స్, ఆధార్ కార్డ్ ఒరిజనల్, జిరెక్స్, 2 ఫొటోస్ తో పాటు ఫార్మల్ డ్రస్‌లో ఇంటర్వ్యూకి పెందుర్తి లోని ఆదర్శ్ డిగ్రీ కళాశాల సెమినార్ హల్ లో హాజరు కావాలని సూచించారు. ఈ సువర్ణ అవకాశాన్ని వివిధ కళాశాలకు చెందిన యువతి, యువకులు ఉపయోగించుకోవచ్చు అని ఆదర్శ డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ టి థియోఫిలస్ తెలియజేసారు.

మట్టి నమూనా వారోత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మాకవరపాలెం : గ్రామాల్లో నిర్వహిస్తున్న మట్టి నమూ నాల వారోత్సవాలను విజయవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతీ గ్రామంలోని మట్టి నమూనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ రైతు మట్టి నమూనాలను పరీక్షించుకోవాలన్నారు. ఇంత వరకు 50 మట్టి నమూనాలు సేకరించినట్లు ఆయన తెలిపారు.

ఐఎన్‌టిఎస్‌ఓలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర - కొమ్మాది : మధురవాడ బక్కన్నపాలెం రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ సంస్థ ఇటీవల నిర్వహించిన ద్వితీయ స్థాయి పరీక్షలలో 397 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఇందులో 120 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, మిగిలిన విద్యార్థులు కన్సలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. మొదటి బహుమతి సాధించిన డి. వైష్ణవి, జె నిక్షిత లకు టాబ్స్, ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థికి స్మార్ట్ వాచ్, నాల్గవ బహుమతి సాధించిన విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ ఐదవ బహుమతి సాధించిన విద్యార్థికి హెడ్ సెట్స్ ముఖ్యఅతిథి అహ్మద్ అలీ చేతుల మీదుగా అందుకున్నారు. ముఖ్యఅతిథి అహ్మద్ అలీ మాట్లాడుతూ తల్లిదండ్రుల సహాయ సహకారాల వలననే శ్రీ చైతన్య విద్యాసంస్థలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నాయని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ఇంకా బాగా మెరుగుపరుచు కోవటానికి ఇటువంటి పోటీ పరీక్షలు దోహదపడతాయని తెలియజేశారు. ఉత్తరాంధ్ర శ్రీ చైతన్య పాఠశాలల ఏ.జీ.ఎం. సురేష్, శ్రీ చైతన్య పాఠశాలల విశాఖ జోనల్ కో-ఆర్డినేటర్ రాజేష్, ప్రైమరీ జోనల్ కో-ఆర్డినేటర్ శైలజ, వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు,సి-బ్యాచ్ ఇన్చార్జ్ జగదీష్ ఒలింపియాడ్ ఇన్చార్జ్‌లు నీలిమ, సుష్మ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

పరిశుభ్రతపై రాజీ లేదు : ఏఎమ్‌హెచ్‌ఓ

విశాలాంధ్ర - గాజువాక : పరిశుభ్రత లో ప్రజలకు అసౌకర్యము కలిగితే శానిటరీ సిబ్బందిపై చర్యలు ఉంటాయని ఏఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్ కిరణ్ కుమార్ హెచ్చరిక చేశారు. జీవీఎంసీ 85 వార్డ్ పెదమడక, బీసీ కాలనీ, పినమడక సచివాలయ పరిధిలో సిక్స్ జోన్ ఏఎంహెచ్వో డాక్టర్ ఎస్ కిరణ్ కుమార్ పర్యటన చేసి పారుశుధ్య పనులు, షాపులు వారు ట్రేడ్ టాక్స్, చెత్త పన్ను కలెక్షన్ విషయాలు సదరు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని మురుగు కాలువ లో చెత్త పేరుకో కుండా చూడాలని, వీధిలో సాధారణంగా పరిశుభ్రం చేసి ఆసుపత్రి, పాఠశాలలో, కూడలిలో చెత్త లేకుండా శానిటరీ సిబ్బంది పనిచేసి వారికి చెత్త తరలించడానికి అవసరమైన జెసిపి టిప్పర్లు సప్లై చేస్తామని, ప్రతి వార్డ్ లోని శానిటరీ ఇన్స్పెక్టర్ ,సచివాలయం శానిటరీ పర్యావరణం కార్యదర్శులు ఎప్పటికప్పుడు శానిటరీ సిబ్బందిని కోఆర్డినేట్ చేసుకొని పరిశుభ్రం గా ఉండేటు చుసుకోవాలని సూచనలు చేసారు. గాజువాక జోన్ పరిధిలో చాలావరకు పందులను గన్ షూటర్స్ ద్వారా నిర్మూలించడం జరిగిందని ఇటీవల వైరస్ వచ్చి చాలా వరకు పందులు మరణించడం జరిగిందని కుక్కలు ఎక్కువ ఉన్నట్లు మాకు ఫిర్యాదు చేసినట్లయితే కుక్కలు బండి కూడా పంపించడం జరుగుతుందని, స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా మన విశాఖ నగరానికి ఉత్తమ స్థానం రావడానికి కాలనిల్లో ఉన్న స్వచ్ఛంద సంస్థలు పుర ప్రజలు సహకరించాలని కోరారు. ఏడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల అగనంపూడి ప్రాంతంలో వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామ దేవతల ఉత్సవాల్లో శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయం కార్యదర్శులు, సూపర్వైజర్లు పారిశుద్ధ్య కార్మికులు చేసిన విశిష్ట సేవలను అభినందించారు. బొర్రమాంబ గెడ్డ పందులకు స్థావరం అయినదని ఆ గెడ్డ ఎప్పటికప్పుడు క్లీన్ చేసి పందులు, కుక్కలు లేకుండా చేయాలని కోరారు. గాజువాక జోన్ ఎస్ ఎస్.బి వి రామారావు 85 వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ బి సీతారాం సచివాలయం కార్యదర్శి ఎం శ్రీను స్థానిక యూత్ నాయకులు రాయి విజయ్ కుమార్ సూపర్వైజర్ భాను పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత

విశాలాంధ్ర - పెదగంట్యాడ : పెదగంట్యాడ:-పేద వర్గాలకు వైఎస్సార్ బీమా కొండంత ధైర్యాన్ని స్తుందని 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు.జీవీఎంసీ 65 వ వార్డు, భానోజీతోటకు చెందిన నానుబల్లి రామలక్ష్మి (42) అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా ద్వారా తక్షణ సాయం కింద రూ.10 వేలను మృతుని కుమారుడికి అందజేశారు.ఈ సందర్భంగా నరసింహ పాత్రుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకం కింద దాదాపు 3 వేల జబ్బులకు ఉచితంగా వైద్యం అందజేస్తున్నారని కొనియాడారు. పేదప్రజలు ఎవరైనా వ్యాధుల బారినపడి మరణిస్తే వారికి వైయస్సార్ బీమా పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్దింటి మంగునాయుడు, జానా సతీశ్, యర్రా సతీశ్, పెంద్ర రాజు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణ, అడ్మిన్ మోహన్, వాలంటీర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు సమాజానికి ఉపయోగపడాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచే జర్నలిస్టులు సమాజానికి ఉపయోగపడాలని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కొణతాల హరినాథ్ బాబు సూచించారు. అనకాపల్లి జర్నలిస్ట్ ఫోరం సభ్యుల సామూహిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు పలు సూచనలు చేశారు. అనంతరం అధ్యక్షులు దాడి వెంకటరావు, ప్రధాన కార్యదర్శి వానపల్లి రమణ, గౌరవ అధ్యక్షులు విల్లూరి రాముడు ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారు పెంటకోట జగన్నాథ రావు, న్యాయవాది ఆర్గనైజింగ్ సెక్రటరీ కే సాయిరాం,, ఉపాధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ, కార్యదర్శి డిఎన్ కుమార్, సహాయ కార్యదర్శి విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు అజయ్ ప్రసాద్, కోశాధికారి బొడ్డేడ కృష్ణ, కార్యవర్గ సభ్యులు దొడ్డి గోపి, ఎక్స్ అఫిషియో సభ్యులు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా న్యూస్ 99 రెండు తెలుగు రాష్ట్రాల ఇంఛార్జి నేతాజీ పాల్గొన్నారు.

సేతు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

సబ్ డివిజనల్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

విశాలాంధ్ర - చింతపల్లి : మారుమూల గిరిజన ప్రాంతాల్లోని గిరిజనులకు వారి సౌకర్యార్థం ఆధార్ నమోదు అప్డేట్స్, మొబైల్ లింక్ యాప్లు డ్రైవింగ్ లైసెన్స్ మేళ మరియు లోన్ యాప్ లతో రుణాలు అందించడానికి చింతపల్లి పోలీసు శాఖ సేతు అనే కార్యక్రమంలో భాగంగా ముత్యాలమ్మ జాతరకు విచ్చేయుచున్న భక్త జనానికి సహకారం అందిస్తున్నామని స్థానిక సబ్ డివిజనల్ అదనపు ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సేతు కార్యక్రమంలో భాగంగా చింతపల్లి పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆధార్ నమోదు అప్డేట్స్, మొబైల్ లింక్ యాప్ లలో వ్యక్తులకు సహాయం అందించడానికి ముత్యాలమ్మ జాతరలో పాత బస్టాండ్ కూడలి వద్ద ఒక స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ మేళ మరియు పి ఎం ఈ జి పి ద్వారా రుణాలకు సంబంధించి అవసరమైన వాళ్ళు వారి పేర్లను ఈ స్టాల్ నందు నమోదు చేసుకోవచ్చునీ, ఇలా పేర్లు నమోదు చేసుకున్న వారికి డ్రైవింగ్ లైసెన్స్, త్వరలో ప్రకటించనున్న లోన్ మేళ జరుగు సమయంలో వారు ఎప్పుడు రావాలనేది పోలీసు వారు తెలియజేస్తారన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - నాతవరం : ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారు స్వచ్ఛందంగా వైదొలగకపోతే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి కేసులు నమోదు చేస్తామని నాతవరం తహశీల్దార్ పి.కనకారావు హెచ్చరించారు. మండలంలో మన్యపురట్ల గ్రామ సమీపంలో ఏపి పురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 38/1, 38/2లో సుమారుగా 4.90 ఎకరాల భూమిని కొందరు ఆక్రమించుకున్నారన్నారు. ఆయా భూమిని కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సర్వే చేసి ఆక్రమణలను తొలగించి భూమిని స్వాదీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఈ భూమిలో స్థానికులు ఆక్రమించుకొని వ్యవసాయం సాగు చేసుకునే సమయంలో హెచ్చరికలు చేశామన్నారు. ప్రస్తుతం ఈ భూమిలో ఎలాంటి కట్టడాలు గాని వ్యవసాయ పంటలు ఏమీ లేవని, ఖాళీ భూమి ఉందన్నారు. తమకు వచ్చిన సమాచారం మేరకు ఆ భూమిలో ఆక్రమించుకొని సాగు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న వదంతులతో రెవెన్యూ శాఖ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. ఈ భూమిలోకి ఎవరూ వెళ్లరాదని భూమిపై తలయారీలను కాపలా ఉంచామన్నారు. ఈ భూమికి సంబంధించి ఎవరి వద్దనైనా ఎలాంటి రికార్డులు ఉన్నా తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ప్రభుత్వానికి సంబంధించి భూములు ఆక్రమించడం చట్టరీత్యా నేరమన్నారు. మండల వ్యాప్తంగా దండోరా ద్వారా ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసిన వారిని దృష్టిలో పెట్టుకొని తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిటి చైన్లు, ఆర్ఐ నారాయణరావు, వీఆర్వోలు భూపతిదేవ్ గణేష్, బాబు సర్వేయర్ విజయకుమార్ పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఈనెల 20వ తేదీన గురువారం అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నిర్ణయించిందని పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు తెలిపారు. అన్ని నియోజకవర్గ ప్రధాన కేంద్రాలతో పాటు మండల కేంద్రాలు గ్రామ కేంద్రాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి. అనంతరం రక్తదాన శిబిరాలు, అన్నదానం, పేదలకు బట్టలు పంపిణీ, నిత్యవసర సరుకులు పంపిణీ, ఆసుపత్రిలో రోగులకు రొట్టె పళ్ళు పంపిణీ, వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు రాష్ట్ర కార్యాలయానికి తప్పనిసరిగా పంపించాలని, అలాగే సోషల్ మీడియాలో కూడా విస్తృతంగా పోస్టులు పెట్టాలని నాగ జగదీష్, కాశీ నాయుడు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ వెంకటపూర్ణిమ

విశాలాంధ్ర - హుకుంపేట : మండల కేంద్రము స్థానిక గ్రామ పంచాయతీ గ్రామానికి చెందిన వేమవరపు శ్రీను గత మూడు రోజులు క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక సర్పం చ్ సమ్మిడి వెంకటాపూర్ణిమ మంగళ వారం మృతురాలు కుటుం బన్ని పరామర్శించి ప్రభుత్వ వైస్సార్ భీమా పథకానికి అర్హుడైన వ్యక్తి కావున ఈ పథకం ద్వారా మంజూరయ్యే 1 లక్ష రూపాయలు గాను తక్షణమే మృతుడు భార్య వేమవరపు వెంకటలక్ష్మి కి రూ"10 వేలరూ పాయలు సర్పంచ్ చేతుల మీదుగా అందజే శారు. మిగత 90 వేల రూపాయలు మృతుడు భార్య వేమవరపు వెంకటలక్ష్మి అకౌంట్లో జమ చేస్తాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి ప్రదీప్ చంద్ర, వెల్ఫేర్ అసిస్టెంట్ శిరోమణి, వాలంటీర్స్ రవితేజ, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

పాత ఫోన్లు ఎక్ఛేంజ్ కార్యక్రమం ప్రారంభించిన ఫ్లిప్కార్ట్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రముఖ ఈ మార్కెట్ ప్రాంగణం, ఫ్లిప్కార్ట్ నేడు వినూత్నమైన 'ఇప్పుడు మార్చుకోండి, తరువాత అప్పగించండి. కార్యక్రమం' ప్రారంభించింది. దీని ద్వారా వినియోగదారులు అత్యుత్తమ మార్పిడి విలువను తమ పాత ఫోన్లపై పొందడంతో పాటుగా ఫ్లిప్ కార్ట్ పై నూతన ఫోన్ ను కొనుగోలు చేసిన తరువాత పాత ఫోన్ అప్పగించేందుకు 10 రోజుల సమయం కూడా పొందవచ్చు. ఈ కార్యక్రమం అత్యధిక స్మార్ట్ఫోన్ బ్రాండ్లు, మోడల్స్ దాదాపు అన్ని ధరల శ్రేణి వద్ద అందుబాటులో ఉంటుందని ఫ్లిప్కార్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్-న్యూ బిజినెసెస్ ఆదర్శ్ మీనన్ చెప్పారు. వినియోగదారులు తమ స్మార్ట్ఫోన్లు ఎక్కడ కొనుగోలు చేసినప్పటికీ ఫ్లిప్కార్ట్‌పై నూతన ఫోన్ కొనుగోలు కోసం మార్చుకోవచ్చునని కార్యక్రమం ఫ్లిప్కార్ట్ తమ సేవలను అందిస్తున్న 15 వేలకు పైగా పిన్ కోడ్స్ వ్యాప్తంగా అందుబాటులో ఉంటుందన్నారు. డోర్ స్టెప్ పికప్ సౌలభ్యం మాత్రమే కాకుండా వినియోగదారులు ఫ్లిప్కార్ట్ గిఫ్ట్ ఓచర్ రూపంలో లేదా వారి యుపీఐ ఐడీ/బ్యాంక్ ఖాతాలోకి నేరుగా బదిలీ చేసే అవకాశం ఎంచుకోవచ్చునని, వినియోగదారులు ఎంచుకున్న చెల్లింపు అవకాశాలపై ఆధారపడి, ఈ చెల్లింపులను పాత ఫోన్ అందుకున్న 48 గంటలలో పూర్తి చేస్తారని చెప్పారు.

అటవి శాఖ ఆధ్వర్యంలో ఫర్నిచర్ పట్టివేత

విశాలాంధ్ర - చింతూరు : డియఫ్ఓ సాయిబాబా ఆదేశాల మేరకు స్ట్రైకింగ్ ఫోర్స్ లారీలో తరలిస్తున్న జిత్రేగి ఫర్నిచర్ మంగళవారం స్వాధీనం చేసుకున్నారు . వివరాలు ఇలా ఉన్నాయి. డొంక రాయి గ్రామం నుండి భద్రాచలం తరలిస్తున్న ఎ పి 05 టి బి 4544 అనే లారీలో కొండ చీపుర్ల కింద జిట్ రేగి కలప తో తయారు చేసిన రెండు మంచాలు, ఒక డైనింగ్ టేబుల్ సెట్ స్ట్రైకింగ్ ఫోర్స్ చింతూరు మండలంలోని సింగన్నగూడెం వద్ద మంగళవారం ఉదయం పట్టుకున్నారు. ఈ ఫర్నిచర్ల ను అక్రమంగా తరలిస్తున్న కొర. సోన ను అదుపులోకి తీసుకున్నారు.లారీ నీ కూడా స్వాధీనం చేసుకొని డి యఫ్ ఒ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు సాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ ఓ సాయిబాబా, రేంజ్ ఆఫీసర్ పి విజయలక్ష్మి, అరుణకుమారి, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది రవి, వెంకటేష్, రమేష్, రాజు, కే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర - రావికమతం : దివ్యాంగుల విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సేవలు మరియు సదుపాయాలు కల్పిస్తూ దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తుందని చోడవరం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ కరణం ధర్మశ్రీ గారు అన్నారు. మంగళవారం మండలంలో గల మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సహిత విద్యా కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ విద్యార్థులకు 8 వీల్ చైర్లు, 2 ట్రై సైకిల్స్ , రెండు సీపీ చైర్లు,8 వినికిడి యంత్రాలతో పాటు బుద్ధిమాంద్యం గల 31 మంది దివ్యాంగ విద్యార్థులకు ఎం.ఆర్.కిట్లు (భోదనోపకరణసామాగ్రిని) ఎమ్మెల్యేశ్రీ కరణం ధర్మశ్రీ , ఎంపీపీ పైల రాజు, జడ్పిటిసి ఆదిమూర్తి రమణమ్మ , అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయ అధికారిని శకుంతల, ప్రధానో పాధ్యా యురాలు ఎం.జయలక్ష్మి చేతుల మీదుగా దివ్యాంగ విద్యార్థులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు కూడా సాధారణ విద్యార్థుల వలె అన్ని రంగాల్లో విజయాలు సాధి .స్తున్నారు. ప్రభుత్వం సాధారణ విద్యార్థులతో పాటు దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ అదనంగా ప్రత్యేకమైన సేవలు మరియు సౌకర్యాలు అందజేస్తుంది. దివ్యాంగుల సేవయే విశ్వమానవసేవ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయ అధికారిని శకుంతల మాట్లాడుతూ రావికమతం మండలానికి మూడు లక్షలు రూపాయలు విలువ చేసే 31 మంది దివ్యాంగ విద్యార్థులకు ఎం.ఆర్ కిట్లు ను, రెండు లక్షల రూపాయలు విలువ చేసే 8 వీల్ చైర్లు, రెండు ట్రై సైకిల్స్, 8 వినికిడి యంత్రాలను అందించడం జరిగింది అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష నుండి దివ్యాంగ విద్యార్థులకు ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, హెూం బేస్డ్ అలవెన్స్ మరియు గర్ల్స్ స్టైఫండ్ కూడా అందించడం జరిగిందని అన్నారు. దివ్యాంగ విద్యార్థులందరికీ ఉపకరణాలు మరియు ఎం.ఆర్ కిట్లు రావడానికి ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడుల కృషి కృషితో జిల్లాలో అత్యధికంగా 34 మంది 9 మరియు 10వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు నేషనల్ స్కాలర్షిప్ రావడం జరిగింది అని, అలాగే 31 మంది దివ్యాంగ విద్యార్థులకు ఎం.ఆర్ కిట్లు కూడా రావడం జరిగింది అని అన్నారు. కార్యక్రమంలో రావికమతం మండలం ఎంపీపీ పైల రాజు గారు, జడ్పిటిసి ఆదిమూర్తి రమణమ్మ గారు, ప్రెసిడెంట్ శివ గారు, పాఠశాల చైర్మన్ శేషు, ఎంపీటీసీ జి సత్యప్రసాద్, మండల విద్యాశాఖ అధికారిని జయలక్ష్మి, ప్రధానో పాధ్యాయురాలు ఎం.జయలక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు జగన్నాథ నాయుడు తదితరులున్నారు.

పోలవరం నిర్వాసిత ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని ఐటీడీఏ ముట్టడి

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని పోలవరం నిర్వాసిత సమస్యలు పరిష్కారం చేయాలంటూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, పల్లపు వెంకట్, మండల కార్యదర్శి సీసం సురేష్ మాట్లాడుతూ చింతూరులో ఆదివాసీల పోలవరం సర్వేను తక్షణమే ప్రారంభించాలని. గిరిజ నేతరులకు కూడా ప్రభుత్వమే భూమి ఇచ్చి ఇల్లు కట్టి ఇవ్వాలని . మొదటి ప్రాధాన్యతగా ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తాడ్వాయిలో మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా ఇల్లు నిర్మాణాలు చేయాలని డిమాండ్ చేశారు. 2022లో వచ్చిన వరదల్లో పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా చింతూరు మొత్తం మునిగిపోయిందని దానికోసం 41.15 కాంటూరులో చింతూరు గ్రామాన్ని కలిపి ఇప్పటికే చేర్చాలని ఆ విధంగా ఇటీవల కుటుంబాలు సర్వే నిర్వహించాలని గ్రామస్థులు కూడా పెట్టడం జరిగిందని అనంతరం సవరణలు సర్వేలు సరిచూసి వాలంటీర్లు సర్వే నెరవేర్చుతారని అనంతరం రెవెన్యూ వారు సర్వే ప్రారంభించడం జరిగిందని సర్వేను ఆపివేసి మరోసారి మొదటి ఆప్షన్ అనగా ప్రభుత్వం నిర్మించి ఇచ్చే ఇంటిని అధికారులు మీటింగ్లో వెల్లడి చేసి వాలంటీర్లకు చెప్పడం జరిగిందన్నారు .కుక్కునూరు వేలేరుపాడు విఆర్ పురం మండలాల్లోని గిరిజనేతరులకు తాడువాయిలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. ఇక్కడ కూడా మొదట మాదిరిగా ఆప్షన్ ఇవ్వడం జరిగిందని మరల ఎటువంటి జీవో లేని ఈ ప్రతిపాదనను ప్రచారాన్ని అధికారులు ముందుకు తేవటం దుర్మార్గమన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో సూరజ్ గనూరే ఆందోళన వద్దకు చేరుకొని సమస్యలను తెలుసుకున్నారు. నాయకులు మాట్లాడుతూ గిరిజనేతరులకు కేవలం చింతూరు మండలానికి ప్రయారిటీ పేరుతో ఒకటో ఆప్షన్ తొలగించి రెండు మూడు ఆప్షన్లు మాత్రమే కేటాయించడం సరికాదన్నారు.

సూపర్ క్యారీని పరిచయం చేసిన మారుతి సుజుకీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ (ఎంఎస్ఐఎల్), తమ అభివృద్ధి చేయబడిన లైట్ కమర్షియల్ వెహికిల్-సూపర్ క్యారీ ఆరంభాన్ని ప్రకటించింది. గొప్ప నాణ్యత మరియు సామర్థ్యానికి విలువనిచ్చే వారి కోసం రూపొందించబడిన సూపర్ క్యారీని ఇప్పుడు మారుతి సుజుకీ అధునిక 1.2లీ, కే-సిరీస్ డ్యూయల్ జెట్, డ్యూయల్ వీవీటీ ఇంజన్ మద్దతు చేస్తోంది. మారుతి సుజుకీ వారి సూపర్ క్యారీ మినీ-ట్రక్ ను 4-సిలిండర్ ఇంజన్ మద్దతు చేస్తోంది. ఇప్పుడు అది పెట్రోల్ వేరియెంట్ లో యొక్క గరిష్ట పవర్ యొక్క గరిష్ట టార్క్ యొక్క 104.4%వీ2% ను మెరుగుపరచబడిన సామర్థ్యాన్ని అందిస్తోంది. ఇంతకు ముందు కంటే ఎక్కువ ఎత్తైన ప్రదేశాలకు కష్టమైన్ డ్రైవ్ చేసే వీలు కల్పించే మెరుగుపరచబడిన గ్రేడబిలిటిని అందించే అభివృద్ధి చేయబడిన ఫైవ్-స్పీడ్ మ్యాన్యువల్ ట్రాన్స్ మిషన్ కు కొత్త ఇంజన్ తయారు చేయబడింది. కొత్త సూపర్ క్యారీ ఆరంభోత్సవం గురించి మాట్లాడుతూ, శశాంక్ శ్రీవాత్సవ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మార్కెటింగ్ సేల్స్, మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ ఇలా అన్నారు, "మారుతి సుజుకీ కస్టమర్ అంచనాలను మించిన ఉత్పత్తులను అందించడంలో ఎల్లప్పుడూ విశ్వసిస్తుంది. భారతదేశపు మినీ-ట్రక్ కస్టమర్ యొక్క విలక్షణమైన అవశ్యకతల కోసం నిర్మించబడిన ద సూపర్ క్యారీ , 2016లో ఇది ఆరంభించబడిన నాటి నుండి 1.5 లక్షల కు పైగా అమ్మకపు వాహనాల బేరిజుతో ఎంతగానో స్వీకరించబడింది. కొత్త సూపర్ క్యారీ కస్టమర్స్ కు అద్భుతమైన ప్రతిపాదన అందించడాన్ని కొనసాగిస్తుంది. మా కస్టమర్స్ మరియు భాగస్వామి తమ విలువలో ఇది ఒక ఆదర్శవంతమైన అనుచరునిగా నిరూపించబడుతుందని మేము ఆశిస్తున్నాము."అన్నారు.

కొత్తకోటలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - రావికమతం : మేజర్ పంచాయితీ కొత్తకోట గ్రామంలో శివాలయంలో ఉన్న మురుగుకాలువలు, సిమెంటు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రత్యేక శ్రద్ధకనబర్చారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంఅనంతరం ఆయన గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికార్లతో మంగళవారంఎప్రత్యేక సమీక్ష నిర్వహించారు. తన పై ప్రత్యేక అభిమానం చూపిన ఆ గ్రామంలో నాయకులు, అధికార్ల మధ్య సమన్వయం లోపం కారణంగా ఎక్కడికక్కడ అపరిశుభ్రత నెలకొందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఏ ఇంట చూసినా, ఏ వీధిలో చూసినా కాలువలు, రోడ్డు దుస్థితిపైనే పిర్యాదులు వచ్చాయన్నారు. ధర్మశ్రీ ఆధ్వర్యంలో 20 నుండి నాలుగు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ : ఈ నెల 20 నుండి వరుసగా నాలుగు రోజుల పాటు కొత్తకోట గ్రామంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. తాము ప్రతి రోజూ వచ్చి పనులను స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, టీఎన్ఎస్ డైరెక్టర్ నక్కవిల్లి, సెర్పంచ్ లోవరాజు, ఉప సెర్పంచ్ దేవా, ఆదిమూర్తి, దేవా, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి

విశాలాంధ్ర - ముంచింగి పుట్టు : రాష్ట్ర ప్రభుత్వ హయాంలోని గిరిజన ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ అన్నారు,మంగళవారం మండలంలో గల దారెల పంచాయితీ పెద్ద పేట, పేటమాలిపుట్టు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే ఆయా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో భాగంగా 152 గడపలకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరుపై ప్రజల నుండి అడిగివివరాలు తెలుసుకున్నారు.

రెండు పూటలా పని చేయాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం : ఉపాధి కూలీలు రెండు పూటలా పని చేయాలని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో చేపట్టిన ఉపాధి పనులు క్వాంటిటీ పూర్తి చేయాలని లేనిపక్షంలో ఆదివారం కూడా పనులు చేయాల్సి ఉంటుందన్నారు. ఎండ తీవ్రత ఎంత తీవ్రంగా ఉంటుందో ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు మధ్యాహ్నం 4 గంటల నుండి ఆరు గంటల వరకు పని చేయాలన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చింతపల్లి : జగనన్నే మా భవిష్యత్తు, జగనన్న మా నమ్మకం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని చౌడు పల్లి సర్పంచ్ గెమ్మెల లలిత అన్నారు. ఆ పంచాయతీలోని వివిధ గ్రామాలలో మంగళ వారం జగనన్నే మా భవిష్యత్తు జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె గడపగడపకు వెళ్లి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్ లు గడపలకు అంటించడంతోపాటు వైకాపా ప్రభుత్వంలో ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమాన్ని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. లబ్ధిదారుల ముఖాలలో వైకాపా ప్రభుత్వం పట్ల కృతజ్ఞత భావం కనిపించిందన్నారు. మళ్లీ మళ్లీ వైకాపా ప్రభుత్వమే అధికారంలోకి రావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పంచాయితీ వార్డు సభ్యుడు కరుణానిధి, వైకాపా నాయకులు అరడ గంగన్న దొర, గెమ్మెల సింహాచలం, ధనుర్ది కార్తీక్, ఆ పార్టీ గృహ సారథులు పాల్గొన్నారు.

విజేఎఫ్ కార్యకలాపాలపై ముగ్గురు అధికారులతో కమిటీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : వీజేఎఫ్ ప్రస్తుత పాలక వర్గ అక్రమాలు పై విచారణకు ముగ్గురు సభ్యుల కమిటీ నియమించిన జిల్లా కలెక్టరు జి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ రిజిస్ట్రార్, డి డి ఐఅండ్ పిఆర్ తో కమిటీ నియమించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లి కార్జున పన్నెండు సంవత్సరాలుగా వీజేఎఫ్ లో తిష్ట వేసిన గంట్ల శ్రీనుబాబు నేతృత్వంలోని పాలక వర్గం కోట్లాది రూపాయల నిధుల దుర్వినియోగం, అక్రమ కార్యకలాపాలు, కోర్టు కేసుల పేరిట సభ్యులను మోసం చేశారని కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన వీజేఎఫ్ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం నిర్వహణ, ఎన్నికల సభ్యత్వం ఆరోపణలు నిధుల వినియోగంపై వచ్చిన ఫిర్యాదులపై ముగ్గురు జిల్లా అధికారులు విచారణ చేపట్టి 48 గంటల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ప్రొసీడింగ్ అధికారులను కలెక్టర్ జారీ చేసినట్లు తెలియజేశారు.

కోటి రూపాయలతో ఉపాధి హామీ పనులు

విశాలాంధ్ర - కొయ్యూరు : మండలంలో కోటి రూపాయలతో ఉపాధి హామీ పథకంలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఎంపిపి వైర్యర్లల రాజులమ్మ పేర్కొన్నారు. మండలంలోని నల్లెండ పంచాయతీ గ్రామంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నూతనంగా మంజూరైన ఉపాధి హామీ పథక పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజులమ్మ మాట్లాడుతూ వలసల నివారణతో పాటు గిరిజనులకు ఉపాధి కల్పించే విధంగా వైసీపీ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా రాతి కట్టలు భూమి అభివృద్ధి పనులు అమృత సరోవర్ (చెరువుల అభివృద్ధి), ఉద్యాన పంటల అభివృద్ధికి కోటి రూపాయల అంచనా తో ఉపాధి పథకంలో నూతన పనులను గుర్తించడం జరిగిందన్నారు. గత ఏడాది నగటున ఒక్క ఉపాధి కూలికి రోజుకు 252 రూపాయలు చెల్లించే వారని ఈ ఏడాది అదనంగా 15 రూపాయలు పెంచి 272 రూపాయల రోజు కూలి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఉపాధి పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

మ్యూజియం షాపులో రెంట్ తగ్గించాలి

విశాలాంధ్ర - పాడేరు : అరకు వ్యాలీ ట్రైబల్ మ్యూజియం షాపింగ్ కాంప్లెక్స్ షాపుల రెంట్లు తగ్గించాలని గిరిజన నిరుద్యోగ అభ్యర్థులు ఏపిఒ జెడీజీకు వినతి పత్రం సమర్పించారు. ఏపీఓ ప్రభాకర్ పి. ఐటీడీఏ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వ్యాపారం లేక అధిక రెంటలతో ఇబ్బంది పడుతున్నామని బాధితులు విన్నవించుకున్నారు. షాపుల రెంట్లు తగ్గించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాంగి మోహన్ రావు , బాలకృష్ణ, గంగాధర్, విజయ్ కుమార్, ప్రసన్న, సాగర్, వీరేష్, సాధనంద భవాని, జి. మోహన్ రావు, స్వామి రాజు, ఉషా, రాణి, బాలశేఖరకర్, మనోహర్, పాల్గొన్నారు.

జాతీయ రహదారి ఎన్‌హెచ్ 516ఈ 3జీ ఎంక్వరీ

విశాలాంధ్ర - జీమాడుగుల : మండల కేంద్రంలో మంగళవారం నాడు. ప్రాజెక్ట్ అధికారి మరియు సబ్ కలెక్టర్ పాడేరు వారు, జి. మాడుగుల మండలో. వంజరి,పెద్ద కిల్లారు గ్రామములు, చింతపల్లి మండలం లో భీమనపల్లి మరియు లమ్మసింగి గ్రామములు జాతీయ రహదారి 3జీ ఎంక్వరీ లో భూమి ప్రజల సమక్షంలో భూ సేకరణ చెయ్యడం జరిగినది. మరియు 90 శతము భూమి లోకి అక్కడి అక్కడే సివిల్ కోర్టు నిర్వాహిం భూ తాగదలు సమస్య ను పరిష్కారించడం జరిగినది. ఇందులో తహసీల్దార్ అప్పలస్వామి సిబ్బంది, మండల సర్వేయర్స్ పాల్గొన్నారు.

శతకం పట్టు వద్దకు చేరిన ముత్యాలమ్మ అమ్మవారి ఘటాలు

ఘటాలను మోసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంత ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం సందర్భంగా రెండవ రోజైన మంగళవారం ముత్యాలమ్మ అమ్మవారి వంశస్థులు, అమ్మవారి పూజారి సర్ర అప్పారావు స్వగృహం నుండి ఘటాల (గరగలు) కు పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి, స్థానిక ఎంపీపీ అనూష దేవి, సర్పంచ్ పుష్పలత, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కోశాధికారి, ప్రధాన కార్యదర్శులు దురియ హేమంత్ కుమార్, వసుపులేటి వినాయకరావు, పెదిరెడ్ల బేతాళుడు ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజాదికాలు నిర్వహించి స్థానిక శతకం పట్టు వద్దకు భారీ ఊరేగింపు నడుమ తీసుకొచ్చారు. ధూప దీప నైవేద్యాలతో అమ్మవారిని శతకం పట్టు వద్ద కొలువు తీర్చారు. పోలీసులు పటిష్ట భద్రత నడుమ సాగిన ఈ కార్యక్రమ ఏర్పాట్లను ముందుగానే స్థానిక ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ చింతపల్లి జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్లు రమేష్, అశోక్ కుమార్, చింతపల్లి ఎస్ఐ అరుణ్ కిరణ్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఉత్సవం సందర్భంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి లతోపాటు పలువురు నాయకులు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాలాంధ్ర - తగరపువలస : ఆనందపురం పూల మార్కెట్ సమీపంలో ఉన్న మక్కా మసీద్ లో జరిగిన ఇఫ్తార్ విందులో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు అత్యంత నిష్ఠ నియమాలతో ఆచరించే పవిత్ర రంజాన్ ఈ పండుగ మొదటి రోజు మొదలుకొని 30 రోజైన చివరి దినం వరకూ 10 సం పిల్లలు దగ్గర నుండి వృద్ధుల వరకూ ఉదయం సెహరీ తో ప్రారంభించి సాయంత్రం ఇఫ్తార్ విందు వరకూ ఉపవాసం తో ఉండి ఖురాన్ పఠనం చేస్తూ నమాజ్ (ప్రార్థన) తో భగవాన్ అల్లా తో సమీప సహవాసం కలిగి ఉంటారన్నారు. ప్రతీ రోజు సాయంత్రం కాలం అందరూ కలిసి ఇలా ఇఫ్తార్ ఆచరించడం వారి మత ఆచారం. అంత గొప్ప విందులో భాగస్తులు కావడం మా అదృష్టం గా భావిస్తున్నామని అల్లా మెండైన ఆశీర్వాదాలు ఎల్లవేళలా అందరికి కలగాలన్నారు. విందుకు ఆహ్వానించి నందుకు ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బహాద్ , ఫారూక్, మక్కా మసీదు సంఘం ప్రెసిడెంట్ షేక్ అలీ, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహమాన్, సెక్రెటరీ ఎస్.కె అస్లీమ్, జాయింట్ సెక్రెటరీ షేక్ వహీద్, ఆనందపురం వైస్ ఎంపిపి నాగేశ్వరరావు, ఎస్సైలు నరసింహమూర్తి, శ్యాంసుందర్, మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం,జడ్పీటీసీ కోరాడ వెంకటరావు, కార్యదర్శి శ్రీకాంత్, వైస్ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ల ధనలక్ష్మి రామకృష్ణ, స్థానిక సర్పంచ్ లోడగల రమణ, ఇల్లాపు వెంకటప్పమ్ముస్లిం నాయకులు షేక్ మున్న షేక్ సమీనా, షేక్ ఇబ్రాహిమ్, షేక్ మ దీనా, ముస్తఫా, మస్తాన్,షేక్ రహీం హసీం లక్ష్మ తదితరులు పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన 30 వైసీపీ కుటుంబాలు

విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలోని తీగలవలస పంచాయతీ పంతలచింత గ్రామంలోని మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సీదరి రాధా లక్ష్మి ఆధ్వర్యంలో వైసిపి వార్డు మెంబర్ తో సహా 30 కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీమతి పాచిపెంట శాంతకు మారి సమక్షంలో భాగంగా పార్టీ విధి విధానాలు భావజాలాలు నచ్చి ఆకర్షితులై పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శాంతకు మారి మాట్లాడుతూ గిరిజన హక్కులు, చట్టాలు కాపాడుకునేందుకు సత్తా ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో నిత్యవసర ధరలతో అన్ని రంగాలలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ సామాన్య కుటుంబాలు ఎన్నో కష్టాలు పడుతున్న వాటి నుండి గట్టెక్కించే గలిగేది కాంగ్రెస్ పార్టీ అని నిరంతరం ప్రజా వ్యతిరేక పాలనచేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు తగిన గుణపాఠం చెప్పాలని ఆమె కోరారు. ఆదివాసి పాలన అందిస్తున్న ఈ ప్రభుత్వాల కోసం గ్రామ గ్రామంలో తిరిగి ప్రజలను చైతన్యవంతులు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఏపీసిసి డెలిగేట్ మెంబర్, పి. దిన్న స్వామి. కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పూజారి రామారావు ఆదివాసి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కిముడు ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తమర్బ లక్ష్మీనారాయణ పడాల్. మహిళా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షురాలు సిదారి రాధలక్ష్మి అరకు అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిల్లో.బలరాం నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పాడేరులో భారీ వర్షం ..రహదారికి అడ్డంగా కూలిన భారీ వృక్షం

విశాలాంధ్ర - పాడేరు : అల్లూరి జిల్లా కేంద్రంలోని పాడేరులో వాడుకాళ్లతో కూలిన భారీ వర్షం మంగళవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఒక గంట పాటుగా వర్షం దాటిగా కురిసింది. భారీ వర్షం కారణంగా జిల్లా కలెక్టర్ నివాస భవనం సమీపంలోని పాడేరు -జి మాడుగుల ప్రధాన రహదారిపై భారీ వృక్షం విరిగి పడి రహదారికి అడ్డంగా కూలిపోయింది. వర్షం జోరుగా కురుస్తుండంతో ప్రధాన రహదారిలో వాహన రాకపోకలు లేక పోవడంతో రోడ్డుపై చెట్టు కూలడంతో పెను ప్రమాదం తప్పింది.రహదారి ప్రక్కన వున్నా ద్విచక్ర వాహనం పై వృక్షం పడినది. రహదారిపై చెట్టు కూలిపోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు, స్థానికులు సకాలంలో స్పందించి రోడ్డుపై కూలిన చెట్టును తొలగించి వాహన రాకపోకలను పునరుద్ధరించారు.

బూడిదగడ్డ వాగుపై తక్షణం వంతెన నిర్మించాలి : గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర - కొయ్యూరు : బూడిదగెడ్డ వాగుపై తక్షణం వంతెన నిర్మించాలని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి డిమాండ్ చేశారు. కొయ్యూరు మండలం మారుమూల యు.చీడిపాలెం పంచాయితీలో టిడిపి ఇదేంకర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో పంచాయితీ వాసులు గొట్టెలపాడు సమీప బూడిదగెడ్డ వాగు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా వైసీపీ ప్రభుత్వం ఆ పనులను నిలిపివేయడం దుర్మార్గం అన్నారు. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పంచాయతీలో పర్యటించి నెల రోజుల్లో రెండు కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా నేటికీ పనులు కార్యరూపం దాల్చలేదని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధి చేసే నాయకులు ఎవరో గుర్తించి వారికే ఎన్నుకోవాలని నట్టేట ముంచే వైసిపి నాయకులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ దొరబాబు, ఎస్టీ సెల్ కార్యదర్శి రామ్మూర్తి పాడేరు నియోజకవర్గం తెలుగు మహిళా కార్యదర్శి రత్నం టిడిపి సీనియర్ నేత అబ్బాయి రెడ్డి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు సన్యాసిరావు పాల్గొన్నారు.

అందరి సహకారంతో మరిన్ని విస్తృత సేవలు

ఏపీఈపీడీసీఎల్ నూతన సీఎండీగా పృథ్వీ తేజ్ ఇమ్మడి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్టణం : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగ చరిత్రలో అతి చిన్న వయసులో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పదవిలో నియమితులైన ఐఏఎస్ అధికారి పృథ్వీ తేజ్ ఇమ్మడి మంగళవారం ఉదయం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఏపీట్రాన్స్కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సమన్వయ కమిటీ సభ్యులుగా ఉన్న కాలంలో బహిరంగ మార్కెట్ నుండి తక్కువ ధర్కలో విద్యుత్ కొనుగోలు చేయటంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పృథ్వీ తేజ్ ఇమ్మడి మాట్లాడుతూ తనకు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ గా పనిచేసే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, విద్యుత్ శాఖామాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు ఇంధనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం జగనన్న హౌసింగ్ కాలనీల విద్యుదీకరణ, వ్యవసాయానికి పగటిపూట 9 గంటలు పాటు విద్యుత్ సరఫరా, 24%ల%7 అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొరకు 33కెవి, 11 కెవి ట్రిప్పింగ్ లను తగ్గించుట, సంస్థ అందించే సేవలన్నిటిని వినియోగదారులకి చేరువ చేసేటువంటి ప్రభుత్వ పథకాలు అమలుకు పటిష్టమైన చర్యలు చేపడతాన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సంస్థలో నిబద్ధత కలిగిన పటిష్టమైన, నిపుణులైన ఇంజనీర్లు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. భవిష్యత్తులో చేపట్టే అన్ని కార్యక్రమాలకు ఉద్యోగ సంఘాలు, యూనియన్ల నుండి సహకారం తీసుకుంటానని పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించుటలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల వైఫల్యాలు, మరమ్మతు ఖర్చులు, ఆపరేషన్ %ల% మెయింటెనెన్స్ వ్యయాలు తగ్గించటం పై మరియు సబ్ స్టేషన్ ఆటోమేషన్ చేయటం గ్లోబల్ పొజిషనింగ్ ఆధారం, విద్యుత్ చౌర్యాలను అరికట్టేందుకు మరియు నష్టాలను తగ్గించుట, ప్రివెంటివ్ మెయింటెనెన్స్, సాంకేతిక విధానాల ప్రవేశపెట్టుట, సాంకేతికత, కృత్రిమమేధస్సు పై దృష్టి సారించ వలసినదిగా అధికారులకు ఆయన సూచించారు. నూతన సిఎండి గా బాధ్యతలు స్వీకరించిన పృథ్వీ తేజ్ కి ఈపిడిసిఎల్ నుంచి ఎన్పిడిసిఎల్ సిఎండి గా బదిలీపై వెళ్తున్న కె.సంతోషరావుతో పాటు సంస్థ డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, ఎ.వి.వి.సూర్యప్రతాప్, రాధికా అనపూరి, సంస్థ అధికారులు స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.

బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడు అరెస్టు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్టణం : ఈ నెల 9న మధురవాడ పార్క్ లో బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డ యువకుడుని అరెస్టు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ వెల్లడించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు గొండెల సాయి కుమార్(23) గా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించినట్టు చెప్పారు. ఈనెల 9న 11 గంటల సమయంలో బాలిక (9) ఇంటి వద్ద వీధిలో ఆడుకుంటూ ఉండగా సాయికుమార్ ఆమెను బైక్ పై ఎక్కించుకొని మధురవాడ పార్కు దగ్గర గల పొదల్లోకి తీసుకెళ్లి భయపెట్టి అత్యాచారానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదు అందడంతో స్పందించిన పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పోక్సో కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించామన్నారు. నిందితుడు సాయి కుమార్ పై గత ఏడాది అక్టోబర్ 29 న ఆరిలోవలో మరో కేసు ఉందని, అప్పట్లో 10 ఏళ్ల బాలికపై అఘాయిత్యం చేశాడని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి అప్పట్లో రెండున్నర నెలలు జైల్లో ఉన్నాడని, బెయిల్ పై బయటకు వచ్చాడని, ఆయన అతనిలో పరివర్తన రాలేదని సీపీ స్పష్టం చేశారు. నిందితుని అడ్డస్సు ఆరిలోవ, తోట గరువు అని చెబుతున్నప్పటికీ రామాటాకీస్ లో నివాసముంటున్నాడని తెలిపారు. ఈ దర్యాప్తులో నిందితుడి వివరాల్ని ఫుల్లెవారీ చేస్తున్నారని, ఓ ల్యాబ్ లో కూడా పనిచేసినట్లు సీపీ పేర్కొన్నారు. ప్రస్తుతం సాయి కుమార్ బీచ్ రోడ్ లో రాత్రి వేళల్లో అపార్ట్ మెంట్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడని, ఇక నిస్సై దాతర్గా కేసులపై ఆరా తీస్తున్నామని తెలిపారు. **పెండింగ్ ఇ చలానాల బకాయిలతో వాహనాల సీజ్..** ట్రాఫిక్ పై దృష్టి సారిస్తున్నామని, ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న వాహనాల ఇ చలానాలు చెల్లించకపోతే వాహనాలను సీజ్ చేస్తామని సీపీ వర్మ హెచ్చరించారు. ఇప్పటికే వందలాది వాహనదారులకు నోటీసులు జారీ చేశామని ఆయన స్పష్టం చేశారు. పెండింగ్ చలానాలు పే చేస్తేనే తిరిగి వాహనాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. పెండింగ్ చలానాల రికవరీ చేయడానికి ఓ ప్రత్యేక ట్రాఫిక్ బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదేవిధంగా బీచ్ రోడ్ లో స్పెషల్ డ్రైవ్ చేసి బైక్ రేసింగ్ లకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా ట్రిబుల్ రైడింగ్, జిగ్ జాగ్ రైడింగ్, రాంగ్ సైడ్ రైడింగ్లపై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. గుర్తు తెలియని వ్యక్తుల పేర్లతో వస్తున్న లింకులను బిజినెస్ అని చెప్పే మోసపూరిత మాటల ను నమ్మవద్దని ఆయన తెలిపారు. సమావేశంలో డిసిపి విద్యాసాగర్ నాయుడు, దిశా ఏసిపి వివేకనంద, సీ ఐ సోమశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కమిషనర్‌ను కలిసిన 3వ వార్డు కార్పొరేటర్

విశాలాంధ్ర - భీమిలి : మహా విశాఖపట్టణం నగర పాలక సంస్థ (జీవీఎంసీ) కి కొత్తగా వచ్చిన కమిషనర్ సాయికాంత్ వర్మను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, 3వ వార్డు కార్పొరేటర్ దంపతులు గంటా నూకరాజు, గంటా అప్పలకొండలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా పరిధి లోని ముఖ్యంగా 3వ వార్డులో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐరువురు వినతిపత్రం సమర్పించారు. 3వ వార్డులో ఉన్న ఎస్సీ కాలనీ మినీ స్టేడియం, జమ్ము చెరువు, ప్రభుత్వ ఇళ్లు, ప్రమాదకరం ప్రజలు ఎదుర్కొంటున్నారు మందిరిటి సమస్య, శానిటరీ సిబ్బంది కొరత కారణంగా భీమిలి జోనల్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను ప్రస్తావించి పరిష్కారించాలని కోరారు. భీమిలి పురాతన చారిత్రకను వివరించి, ఎంతగా ప్రసిద్ధి చెందిన పట్టణం నేడు అభివృద్ధిలో వెనకబడి ఉందని, తమరు ప్రత్యేక దృష్టి పెట్టి స్థానిక సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి పూనాదులు వేయాలని గంటా నూకరాజు, అప్పలకొండ దంపతులు కోరారు.

ఉక్కు ప్రైవేటీకరణను ఆపండి

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని తక్షణమే విరమించు కోవాలని వామ పక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రచార భేరి పాద యాత్ర లో భాగంగా మంగళ వారం ఉక్కు నగరం సెక్టార్ - 3 కాంప్లెక్స్ వద్ద ప్రారంభ మైన పాద యాత్ర సెక్టార్ 10 మార్కెట్ వరకు కొన సాగింది. ఈ సందర్భంగా వామ పక్ష పార్టీల నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలంతా ముక్త కంఠంతో ఖండించాలని అన్నారు. ఉక్కు ను నూటికి నూరు శాతం అమ్మాల నే ప్రయత్నం ను కేంద్రం విడ నాడాలని అన్నారు. పెంచిన పెట్రోల్ ,డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమం లో -78 వార్డు కార్పొరేటర్ బి.గంగారావు, నాయకులు వై.టి.దాస్, శ్రీనివాస రాజు , వి.ప్రసాద్, చంద్ర కనక రాజు , కే.రాజ బాబు, పుల్లారావు ప్రసాద్, బాల దొర, ఎం.లక్ష్మణ్, కె శ్రీరామచంద్రార వుమహిళా సంఘం నాయకురాలు వేణు తదితరులు పాల్గొన్నారు.